# టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై జనగామ పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 15వ తేదీన జనగామ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీఎం అధికారిక నివాసం ప్రగతి భవన్‌ను బాంబులతో పేల్చివేయాలని వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ 150 పడక గదుల రాజభవన గృహాన్ని రూ.2 వేల కోట్లతో నిర్మించారని ఆరోపిస్తూ సీఎం కేసీఆర్‌ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా ప్రగతి భవన్‌లోకి తెలంగాణ వాళ్లకు ప్రవేశం లేదు, గద్దరన్నకు ప్రవేశం లేదు, దళితులకు ప్రవేశం లేదు, ఆదివాసీలు, తెలంగాణ విద్యార్థులకు ప్రవేశం లేదు, నిరుద్యోగులకు ప్రవేశం లేదు, ప్రజా ప్రతినిధులకు ప్రవేశం లేదన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న కామ్రేడ్ బ్రదర్స్ (కమ్యూనిస్టు పార్టీలు)కు కూడా ప్రవేశం లేదన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్ భారత ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. జనగామ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై అర్బన్ పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.



ఏబీవీ డిగ్రీ కాలేజీలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన అధికారులు

# ఎవరో ఒకరికేనట!

- భూ యజమాని లేదంటే కౌలు రైతుకు రైతుబంధు ఇస్తరట
- ఎన్నికలకు ముందే మాట మార్చిన రేవంత్
- ఒకరికి ఇస్తే ఇంకొకరికి మొండి 'చెయ్యి'
- ఇదీ బూటకపు కాంగ్రెస్ తీరు

జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : తాము అధికారంలోకి వస్తే రైతులకు అదిచేస్తాం.. ఇది చేస్తాం అని రేవంత్‌రెడ్డి కొడుతున్నదంతా 'డబ్బా'నేనని తేటతెల్లమైంది. నెలక్రితం ప్రకటించిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రైతులకు రూ.15 వేలు ఇస్తామని ఉందని, ఇప్పుడేమో పెట్టుబడి సాయం భూ యజమానికి లేదా కౌలు చేసే రైతుకు మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. ఇంతలోనే మాటమార్చడం ఏమిటని రైతులు, రైతుసంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ఆయన మాటలతో కాంగ్రెస్ చెప్పేదంతే బూటకమేనని తెలుస్తోందని విమర్శిస్తున్నారు. కౌలు రైతులకు కాకుండా భూ యజమానులకు మాత్రమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇస్తూ వస్తోందని, ఒకవేళ ఎవరైనా కౌలుకు తీసుకుంటే సదరు భూ యజమాని ఆ డబ్బును కౌలు రైతుకు ఇవ్వొచ్చని చెబుతోందని, ఇలా బీఆర్‌ఎస్ స్పష్టమైన నిర్ణయంతో ఉందని, మరి కాంగ్రెస్ ఏస్టాండ్‌పై ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. నిన్నటిదాకా రైతులందరికీ సాయం చేస్తామని చెప్పి ఇప్పుడు భూ యజమానులు లేదంటే కౌలురైతులు ఎవరో ఒకరికి మాత్రమే రైతు బంధు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నారు. రేవంత్‌రెడ్డి మాటలన్నీ అబద్ధాలేనని ఇలా పూటకో మాట మార్చుతున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని తెగేసి చెబుతున్నారు. కాంగ్రెస్ 60ఏండ్ల పాలనలో రైతుల బతుకులు ఆగమయ్యాయని, మళ్లీ ఇప్పుడు రైతులతో రాజకీయం చేస్తే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే రైతులకు కాంగ్రెస్ చేసిన నష్టం చాలని, ఇకపై ఆ పార్టీ మాయమాటలను నమ్మేది లేదంటున్నారు. మ్యానిఫెస్టోలో ఉన్న హామీపై మాటమార్చడం కాంగ్రెస్‌కే చెల్లిందని, ఆ పార్టీ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని దెప్పిపొడుస్తున్నారు.

## మతిలేకుండా మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 26 : తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఆరు గ్యారెంటీలతో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నది. అధికారంలోకి వస్తే కౌలు రైతులకు కూడా రైతు బంధు ఇస్తామని ప్రకటించిన టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మతి లేకుండా మట్లాడుతున్నడు. తెలంగాణలో కరెంటు సమస్య తీరడంతో పాటు సాగునీటి సమస్య పరిష్కారం కావడంతో పంటల విస్తీర్ణం పెరిగింది. దీంతో పాటు కౌలు రైతుల సంఖ్య కూడా పెరిగింది. కౌలు రైతు ఒక రైతు వద్ద ఆరు నెలలు, సంవత్సరం, రెండేళ్లు పని చేయవచ్చు, అతను ఎవరి వద్ద చేస్తున్నాడు అని ఎలా గుర్తిస్తారు. కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలంటే ముందుగా అతనికి కౌలు హక్కు పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ భూయజమాని కూడా తన హక్కులను కౌలు రైతుకు ఇవ్వడానికి అంగీకరించడు. యజమానికి అభద్రత భావం ఏర్పడుతుంది. కౌలు రైతును ఆదుకోవాలంటే తను పండించిన పంటకు బోనస్ ప్రకటిస్తే సరిపోతుంది. కానీ ఇవేమి ఆలోచించకుండా కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామని క్లారిటీ లేకుండా రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని రైతులు కాని, భూమి యజమాని కాని నమ్మే పరిస్థితిలో లేరు. రేవంత్‌రెడ్డివి బోగస్ మాటలు. ఎన్నికల ప్రచార హామీలే తప్ప కౌలు రైతులను ఆదుకునేలా లేదు. ఇలాంటి హామీలతో ఎన్నికల్లో మరింత నష్టమే తప్ప ఓట్లు మాత్రం పడవు.



–గట్ల కొండల్‌రెడ్డి , రైతు సంఘం రాష్ట్ర నాయకుడు, ఇప్పగూడెం

## ఓట్లు దండుకునేందుకే రేవంత్‌రెడ్డి పాట్లు



దేవరుప్పుల, నవంబర్ 26 : 'రైతుబంధు' విషయంలో కౌలుదార్లకు పెట్టుబడి డబ్బులు పడతాయని రేవంత్‌రెడ్డి అంటున్నాడు. ఇదెలా సాధ్యమవుతుంది. ఆయన మాటల్లో స్పష్టత లేదు. ఓట్ల దండుకోవడానికే మాటల గారెడీ చేస్తున్నాడు. దీన్ని రైతులు పూర్తిగా వ్యతిరేకిస్తారు. యజమానికి రావాల్సింది యజమానికి, కౌలు రైతులకు వచ్చేది కౌలురైతుకు వస్తుందని చెబుతున్నాడు. అదెలా సాధ్యం. లేనిపోని కబుర్లు చెప్పేకన్నా పార్టీ వైఖరి చెబితే బాగుంటుంది. గతంలో కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తాయని చెప్పి చేతులు కాల్చుకున్న కాంగ్రెస్ మళ్లీ అదే వైఖరి అవలంభిస్తున్నది. ఉపాధిహామీ కూలీలకు రైతుబంధు పడుతుందని తెలిపాడు. మాటల్లో తడబడి ఒకరికొస్తే మరొకరికి రాదని అంటున్నాడు. వారు తెస్తున్న చట్టంపై వారికే స్పష్టత లేదని, కేవలం ఓట్ల కోసమే డ్రామాలాడుతున్నట్లు ప్రజలకు అర్థమవుతున్నది. కౌలుదారు విధానం, కాస్తుదారు విధానం రెవెన్యూలో తొలగించారు. దీంతో రైతులు సంతృప్తిగా ఉన్నారు. కాంగ్రెసోళ్లు ఈ తిరకాసు పెడితే రైతులు కన్నెర్రజేస్తారు. ఎన్నికల కొచ్చే ముందు వారి మ్యానిఫెస్టోపై ఎలాంటి స్పష్టత లేకుండా కేవలం ఓట్ల కోసమే మాట్లాడడం జాతీయ పార్టీ కాంగ్రెస్‌కు తగదు. కాంగ్రెస్ పార్టీలోనే ఒక్కో నాయకులు ఒక్కో తీరు, వారి పాలసీపై మాట్లాడుతుండడాన్ని రైతులు, ప్రజలు గమనిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభించకపోగా చేటు చేస్తుంది.

– పెద్దాపురం వెంకటేశ్వర శర్మ, రైతు, దేవరుప్పుల

## రెండు నాల్కల కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు..



బచ్చన్నపేట, నవంబర్ 26 : రైతుల పక్షాన నిలిచేది కేవలం బీఆర్‌ఎస్ పార్టీనే. కాంగ్రెస్‌కు రైతులు బాగుపడడం ఇష్టం లేదు. అందుకే కరెంటు మూడు గంటలు ఇస్తామంటున్నది. దీనికి తోడు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్పడం విడ్డూరం. కేసీఆర్ సార్ ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.16 వేలు ఇస్తామంటే. కాంగ్రెస్ మాత్రం ఎన్ని ఎకరాలున్నా ఏడాదికి రూ.15 వేలు మాత్రమే ఇస్తామంటున్నది. ఇదెక్కడి అన్యాయం. అబద్దాల కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునిగినట్టే. రేవంత్‌రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేదు. రైతుబంధు కేవలం భూ యజమాని లేదా కౌలు రైతుకు మాత్రమే ఇస్తామని చెప్పడం సిగ్గు చేటు. ఎన్నికలు కాకముందే ఇన్ని మాటలు చెబితే పుసుక్కున ఓటేసి గెలిపిస్తే రైతు బతుకు బజారున పడుతుంది. కాంగ్రెస్ హామీలన్నీ బూటకం. ఒకరికి ఇస్తే మరొకరికి ఇయ్యదట. ఇదెక్కడి చిత్రం. ఢిల్లీ పెద్దలకు సలాం కొట్టేటోళ్లు. వాళ్లు ఎట్లా చెప్పితే అట్లా నడుచుకుంటరు. అదే తెలంగాణలో అయితే స్వతంత్రం ఉంటుంది. కేసీఆర్ ఏది చెబితే అదే ఫైనల్. రైతు బాగండాలంటే. మల్లోసారి కేసీఆర్ కారు గుర్తుకే ఓటెయ్యాలి. అబద్దాలు, మాట మార్చే కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేయాలి. రైతులు జర జాగ్రత్త, రైతు బంధు పైసలు వేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే ఎలా ఇస్తారు. ఎన్నికల ముందు అని రేవంత్ అనడం సిగ్గుచేటు. ఈ నెల 30న కారు గుర్తుపై గుద్దుడే గుద్దుడు. బీఆర్‌ఎస్‌ను గెలిపించుడే.

–బొమ్మెన ఆంజనేయులుగౌడ్, రైతు, బచ్చన్నపేట

## కాంగ్రెస్‌ది నమ్మించి బొండిగె కోసేరకం..

లింగాలఘనపురం, నవంబర్ 26 : పూటకో మాటతో ప్రజలనే కాదు.. పార్టీలనూ నమ్మించి బొండిగ కోసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయాలి. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి రాగానే రైతుబంధు పథకాన్ని రైతులతో పాటు, కౌలు రైతులకిస్తామని ప్రకటించింది. వాపును చూసి బలుపనుకుంటున్న రేవంత్‌రెడ్డి తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లు కలలు కంటున్నారు. ఆలు లేదూ.. సూలు లేదూ.. కొడుకుపేరు సోమలింగం అన్నట్లుగా ఎన్నికల మ్యానిఫెస్టోనే మార్చడం రేవంత్ రెడ్డికే చెల్లింది. మొదటి నుంచి సీపీఎంతో దోస్తీ కట్టిన కాంగ్రెస్ మాటతప్పి తన నైజాన్ని రుజువు చేసుకుంది. ఇప్పుడే మాటలు మారుస్తున్న రేవంత్‌కు అధికారం అప్పగిస్తే రైతులు ఎంత మోసపోతారో గమనించాలి. ఢిల్లీలోని అధిష్టానం చేతుల్లో రాష్ట్ర నాయకులు కీలు బొమ్మలు. వారు చెప్పినట్లు మ్యానిఫెస్టోలో రైతుకు, కౌలు రైతుకు రైతుబీమా వర్తింప చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ నేతల సూచనలతో మాటలు మారుస్తున్నరు. ప్రజలు వాస్తవాలు గమనించి ఆ పార్టీని భూస్థాపితం చేయాలి.



–బొడ్డు కరుణాకర్, ఏఐకేఎస్ జిల్లా కన్వీనర్

## పోస్టల్ బ్యాలెట్ ఓటేసిన జిల్లా అధికారులు

జనగామ, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల విధుల్లో ఉన్న జనగామ జిల్లా ప్రభుత్వ అధికారులు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫెసిలిటి సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా అధికారులు స్వీప్ నోడల్ అధికారి వీ వినోద్‌కుమార్, డీపీఆర్వో పీ రాజేంద్రప్రసాద్, బచ్చన్నపేట, తరిగొప్పుల తహసీల్దార్లు నాగ దివ్య, విశాలాక్షి తదితరులు ఓటు వేశారు. ఈ సందర్భం గా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్ప టి వరకు పోస్టల్ బ్యాలెట్ నమోదై ఓటు వేయని ఉద్యోగులు వెంటనే ఓటు వేయాలని కోరారు.

## ఎంసీహెచ్‌లో అనాథ గర్భిణి ప్రసవం

జనగామ రూరల్, నవంబర్ 26: జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్‌లో అనాథ గర్భిణి మగబిడ్డకు జన్మనిచ్చిన ఘటన ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పెంబర్తికి కొన్ని రోజుల క్రితం ఓ ప్రేమ జంట వచ్చింది. ఇక్కడే ఉంటామని చెప్పి స్థానికంగా ఒకరి ఇంట్లో కిరాయి ఉంటున్నారు. భార్య గర్భిణిగా ఉన్నా భర్త చెప్పకుండా ఇటీవల వెళ్లిపోయి తిరిగి రాలేదు. కాన్పు సమయం రావడంతో ఈ విషయాన్ని స్థానికులు మహిళా సంక్షేమాధికారికి తెలపడంతో ఆమె ఆదివారం సఖీ కేంద్ర నిర్వాహలకు విషయం తెలిపి బాధ్యతను అప్పగించారు. గర్భిణిని ఎంసీహెచ్‌కు తరలించగా వైద్యులు డెలివరీ చేశారు. మగబిడ్డ జన్మించాడు. అనంతరం మహిళా సంక్షేమాధికారి జయంతి సూచనల మేర సఖీ కేంద్ర నిర్వాహకులు తల్లిబిడ్డల సంరక్షణ బాధ్యతను చేపట్టారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

జనగామ చౌరస్తా, నవంబర్ 26 : శాసన సభ ఎన్నికల నిర్వహణ కోసం జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల (ర్యాండమైజేషన్) కేటాయింపు ప్రక్రియను ఆయన ఆన్‌లైన్ పద్ధతిలో చేపట్టారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి 30సీయూలు, స్టేషన్‌ఘన్‌పూర్ 25సీయూలు, పాలకుర్తి 10బీయూలు, 30 సీయూల చొప్పున మొత్తం 10బ్యాలెట్ యూనిట్లు, 85కంట్రోల్ యూనిట్లు కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్‌ఐసీ జాయింట్ డైరెక్టర్ రాంప్రసాద్, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న శివలింగయ్య

## కేంద్ర బలగాల కవాతు

పర్వతగిరి/మడికొండ, నవంబర్ 26: ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కేంద్ర పోలీస్ బలగాలు ఆదివారం గ్రామాల్లో కవాతు నిర్వహించాయి. పర్వతగిరి మండలం చింతనెక్కొండ, ఏనుగల్లు, పర్వతగిరి గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. పర్వతగిరి ఎస్సై వీరభద్రరావు, పోలీస్ బృందం, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు గురికావొద్దని పోలీసులు సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565